

మొదటిసారి జీతం అందుకుని రూమ్‌కు వస్తుంటే ఆలోచనలు అల్లల్లాగా నాలో రేగాయి. నేను జీవితంలో తొలిసారి సంపాదించిన ఈ మొత్తంలో వాటా పంచుకోడానికి నామీద ఆధారపడినవారు ఎవ్వరూ లేరు. కన్నకడుపు కాకపోయినా అంతకన్న మిన్నగా నన్ను చిన్ననాటినుండి పెంచి పెద్దచేసి, నా ఉద్యోగ వార్త విని సంతోషపడిన "అక్క" కూడా ప్రస్తుతం ఇక్కడలేదు. మరి ఈ డబ్బు ఎవరికివ్వను?

గదికి వచ్చి యూనిఫారం తీసి, ముఖం కడుక్కుని ఈజీచైర్‌లో పడుకుని ఒకసారి చదువటమయినా, అక్కడ పడివున్న పేపరు తీసి చూస్తున్నాను. కాని మనస్సు మనస్సులో లేదు. ఏమి ఆలోచిస్తున్నానో నాకే తెలియదు.

వాతావరణ ప్రభావమో, అంతులేని ఆలోచనల కారణమో, బద్ధకంగా వుంది. టైం ఆరు అయినా షార్ట్‌హాండు క్లాసుకో దానికి వెళ్ళ బుద్ధి పుట్టలేదు ఆనాడు "ఉద్యోగం చేస్తున్నా ఇంకా ఈ టైపింగ్ షార్ట్‌హాండ్ దేనికి!" అని ఒక్కొక్కప్పుడు అనిపిస్తున్నా అలాగే నేర్చుకుంటున్నా.

బయట తలుపు చప్పుడయింది. వెళ్ళి తలుపు తీశాను. ఆశ్చర్యం ఉమ ప్రత్యక్షమయింది.

"ఏమండి అలా చూస్తారు! ఈ వేళ క్లాసుకు రాలా ఏం."

"బద్ధకంగా వుందండీ. ఈ రోజు మరి రాలేను. రండి కూర్చోండి" అంటూ కుర్చీ ముందుకు లాగాను. ఆమె వచ్చి కూర్చుంది. నాతోపాటే షార్ట్‌హాండ్ నేర్చుకుంటోంది. పైగా కూడాను ఆ ఇన్‌స్టిట్యూట్‌లో చేరిన ఈ నెలరోజులలోను కనీసం ఒక్కసారి కూడా ఆమెతో మాట్లాడిన జ్ఞాపకం నాకు లేదు. కాని నేడు తలవనితలంపుగా నా రూంకు ఆమె రావడం చూస్తే నాకు మరి ఆశ్చర్యం వేయదూ!

ఆమె ప్రారంభించింది "రేపు మా కాలేజీలో డాన్స్ ప్రోగ్రాం ఒకటి వున్నదండీ. కాలేజీ డ్రమెటిక్ ఎసోసియేషన్ ఫండ్స్ కోసం ఏర్పాటుచేశాం. తప్పక మీరు టికెట్ తీసుకోవడమే కాకుండా, రావాలి" అంది నవ్వుతూ.

"ఓ, దానికేమండీ అలాగే" అన్నాను ఆమె అడిగిన తీరుకు ఆశ్చర్యపోతూ. అటుపయిన ఆమె నాకు టిక్కెట్ ఇవ్వడం నేను చందా చెల్లించుకోవడం యథాలాపంగా జరిగిపోయాయి.

ఆమె వెళ్తూ మరోసారి, "తప్పక రావాలిసుమా" అని హెచ్చరించి మరి వెళ్ళింది. కాని నేను ఫంక్షన్‌కు వెళ్ళలేదు. కారణం నాకే తెలియదు. అలవాటు ప్రకారం బీచ్‌కి వెళ్ళాను.

మరునాడు ఇన్‌స్టిట్యూట్‌లో మామూలుగా కలుసుకున్నాం. ఆమె పలుకరించ

లేదు. పలుకరించే అలవాటు నాకు లేదు. టైం అయిపోయింది. తిన్నగా రూముకు వెళ్ళాను. అక్కడ దగ్గరనుండి వచ్చిన లెటరు టేబిల్ పై వుంటే తీసి మరోకమారు చదువు తున్నాను. ఎందుకో ఆమెకు నేనంటే అంత మమకారం. నా పెళ్ళివిషయం ప్రస్తావించింది. నే నిష్టపడితే తను సంబంధం చూస్తుందట. ఆమె మాటకు ఎదురాడనని ఆమెకు తెలిసినా, ఈ విషయంలో నాకు సంపూర్ణస్వాతంత్ర్యాన్ని ఇస్తున్న అక్కకు నే నేమని జవాబు వ్రాయాలో నాకే అర్థంకాలేదు.

"నమస్తే"

ఇంకెవరున్నారు, ఉష. "ఏమిటండీ ఈ తీరం చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్నారు"అంటూ వచ్చి కుర్చీలో కూర్చుంది.

"క్షమించండి. ఆ రోజు మీ కాలేజీకి రాలేకపోయాను. పనేమీ లేకపోయినా రావాలని లేక రాలేదు." అన్నాను అంతకు ముందే అలా అనాలని నిశ్చయించుకున్న నేను.

"ఓ దానికేం లెండి. అలా బీచ్ కి వెళ్దాం వస్తారా.' నే నెలాగూ బయలుదేరుతున్నాను గనుక అభ్యంతరం చెప్పవలసిన పని లేకపోయింది.

రంగురంగుల ఫ్రాకులు తొడుక్కున్న పాపలతో, రకరకాల జంటలతో మెరీనా బీచ్ ఇంద్రధనస్సులాగుంది. ఉషను అనుసరించి నడుస్తున్నాను. వివిధ రకాలైన ఆలోచనలు మదిలో మెదలుతుంటే ఉషను చూచి ఒకమారు నవ్వుకున్నాను. అలా కొంత దూరం నడిచి ఒకచోట కూర్చున్నాం. ఉష సముద్రంవైపు తదేకంగా చూస్తూ కూర్చుంది ఆమె ఈ లోకంలో వున్నట్టు నాకు గోచరించలేదు. ధైర్యంచేసి నిదానించి చూచాను ఆమె వంక.

కనకాంబరంరంగు నైలాన్‌చీర, ముద్దమందారపు వెల్వెట్ జాకెట్, మెడలో సన్నని గొలుసు, చెవులకు రింగులు, కుడిచేతికి రెండు బంగారు గాజులు, ఎడమ చేతికి చిన్న రిస్ట్‌వాచీ. నుదుట నయాపైసంత బొట్టు, ఫాలభాగంపై ఆడుకుంటున్న ముంగురులు, పిరుదులవంటే జడ నన్ను పరవశుణ్ణి చేశాయి. ప్రయత్నంలేని పరిచయం, తలంచని మైత్రి ఆమెతో నాకు కలిగినందుకు చాల సంతోషమయింది.

చాలసేపు అలా అక్కడ గడిపాం. ఆమె ఏమేమో ప్రశ్నించింది. తోచినమటుకు సమాధానాలిచ్చాను. నేను తెలుసుకున్నది కొద్దిఅయినా ఆనందం మాత్రం అధికమయింది. ఆమె బి. ఎ. ఫోర్త్ ఇయర చదువుతున్నదట. స్వగ్రామం మా వూరుకు దగ్గరే. ఉద్యోగం చేయాలన్న అభిలాష ఎక్కువగా వున్నదట. ఇదీ నేను తెలుసుకొనగలిగినది.

* * *

రూముకు వెళ్ళి పడుకున్నానన్నమాటే గాని నిద్రరావడంలేదు. మనసు పరిపరి విధాల పరుగులెడుతూవుంది. ప్రయత్నం లేకపోయినా కళ్ళముందు ఉష రూపం ప్రత్యక్షమవుతూంది. నాలో ఏ బలహీన శక్తి ప్రవేశించి నన్ను వశపరచుకున్నదో ఏమో నా మనసుపై నా అధికారం ఏమీ పనిచేయుడంలేదు. అబ్బ. ఎంత బలహీనుడి నయిపోయాను!

కాలం మనకోసం ఆగదుగదా! తెల్లవారింది. నన్నావరించిన బలహీనత, బద్ధకం ఇంకా నన్ను పూర్తిగా వదలలేదు. జవాను వచ్చి వాడి పనులు ముగించుకుని వెళ్ళాడు. కాలకృత్యాలు ముగించుకుని రేడియో ట్యూన్‌చేసి కూర్చున్నాను. "కహా కో చలే హై బతాదే ముసాఫిర్ సితారోంసె ఆగే ఏ కైసా జహా..."అన్న లతా మృదుమధుర గానంలో తన్మయుడనైవున్న నేను, ఉష రావడం గమనించలేదు—"ఏమండీ. ఏం చేస్తున్నారు" అని పలుకరించేవరకు.

"ఓ...మీరా. రండి...రండి. ఏంచేస్తాం టానండి. రేడియో నేను అంతే. అంతకన్న బ్రహ్మచారులు చేసేదేముందండీ" అన్నాను నవ్వుతూ.

> ఒక రౌడీని రామయ్య 'గాడిదా' అన్నాడని ఆ రౌడీ ఫిర్యాదు చెయ్యగా కోర్టువారు విచారించి రామయ్యకి జరీమానా వేసేరు. జరీమానా చెల్లిస్తూ రామయ్య జడ్జి నిలా అడిగేడు. "అయితే రౌడీగారిని ఇహా నెప్పుడూ 'గాడిదా' అని అనడానికి విలులేదన్న మాట."
> 'అవును. ఎంతమాత్రం విల్లేదు.' అన్నారు జడ్జీగారు.
> "అయితే గాడిదని 'రౌడీ గారూ' అనవచ్చా?"
> "దానికి కోర్టువారికేమీ అభ్యంతరము లేదు."
> రామయ్య రౌడీ వంక జూచి "శలవు రౌడీగారూ!" అని వెళ్ళిపోయినాడు. —బాబూరావు

"అలాగా. అయితే పెండ్లిచేసుకోండి. అప్పుడు పిల్లలతో బాగా కాలక్షేపం అవుతుంది" నవ్వింది చిలిపిగా.

"మీరు పిల్లలదాకా వెళుతున్నారు. పిల్లనిచ్చే పుణ్యాత్ములు ఇంకా కనిపించనే లేదు" అన్నాను.

"మీకేమండి. ఉద్యోగం, అందం అన్నీ వున్న మీకు పిల్ల నివ్వడానికేముంది."

"అయితే నేను అందగాణ్నని మీరు ఒప్పుకున్నట్టేగదూ" అని కొంటెగా నవ్వాను. ఆమె తక్కువ తిన్నదా. కని పెట్టేసింది.

"అవును. మీ ముఖం చూస్తుంటే కళ్ళు మూసుకోవాలనిమాత్రం అనిపించదు" అంది.

"రక్షించారు. ఆమాత్రం చాలు, మరి మీ కభ్యంతరం లేదనుకుంటా"అంటూ ఆమె వంక సమాధానంకోసం ఆతృతగా చూచాను. ఆమె పలుకలేదు. ఆతృత హెచ్చింది. "చెప్పు ఉషా. నేను ఒంటరిగాణ్ణి. నాకు ఈ ప్రపంచంలో "నా" అన్నవారెవ్వరూ లేరు, చిన్ననాటినుండి పెంచి పెద్దచేసిన "అక్క" మినహా. ఇంతవరకు వివాహం మీద ఏ అభిప్రాయమూలేని నేను, ఇపుడు నన్ను మీకు అర్పణచేసుకోందా మనుకుంటున్నాను. ఆ బాధ్యత స్వీకరించడానికి సంసిదురాలవుగదూ. చెప్పు ఉషా చెప్పు."

ఏనిలా ఆవేగంతో ఏమేమో అంటూంటే ఆమె కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి. దగ్గరకు వెళ్ళి "ఉషా"అంటూ ఆమె కండ్లు తుడిచాను. నా వక్షస్థలంపై వాలిపోయింది ఉష.

రేడియోలోనుండి "సైనసే సైనమిలా కె పియా"అన్న పాట వినిపిస్తూవుంది. చర్చి గంటలు మ్రోగాయి. ఆమె తల నిమురుతూ అన్నాను "చూడు ఉషా. ఆ గంటల మ్రోతల సాక్షి. ఈ క్షణంనుండి నేను నీ వాణ్ణి" అలా అంటూవుంటే నా కండ్లు జలపూరితాలయ్యాయి కంఠం పలుకలేదు సరిగా.

ఉష వెళ్ళిపోయింది. మరునాడు మామూలు ప్రకారం బీచ్‌లో కలుసుకుందామనుకున్నాం. కాని తరువాత ఉష కనిపించలేదు. నా ఆతృత, ఆవేదన ఎలా వ్రాయాలో నాకు అర్థం కావడంలేదు. పది రోజులనుండి కనిపించకపోవడానికి కారణం నాకు ఎంత ఆలోచించినా అంతు పట్టలేదు.

హాస్టల్‌కు వెళ్ళాను. లోనికి వెళ్ళడానికి చాల శ్రమపడవలసి వచ్చింది. జవాను కనిపించింది. ఉషనుగురించి అడిగాను. ఉష ఇప్పుడు హాస్టల్‌లో ఉండటం లేదట. ఎక్కడ వుంటున్నదీ కనుక్కున్నాను.

అతి ప్రయాసమీద ఉష ఇంటిజాడ తీయగలిగాను. తలుపు తెరుచుకుని లోనికి

(58 వ పేజీ చూడండి)

# ★ ఉషా పరిణయం ★

(13-వ పేజీ తరువాయి)

ప్రవేశించాను. జయ, ఆర్తి అక్కడనే వున్నారు! ఉష మంచంపై కూర్చుని వుంది. వాతావరణం మాత్రం ప్రశాంతంగా వున్నట్టేమీ గోచరించలేదు. వారి వదనాలు కళావిహీనమై వున్నాయి. నేను లోనికి ప్రవేశించడం గమనించి కూడా ఎవ్వరూ పలుకరించలేదు. ఉష మాత్రం లేచి నిలబడింది.

"నమస్తే" అన్నాను. జవాబులేదు. ఉష ముఖం ప్రక్కకు తిప్పుకుంది. జయ నన్ను మరొక గదిలోకి తీసికెళ్ళింది. ఉష పెండ్లి వార్త చెప్పింది. అన్నీ నిశ్చయమయిపోయినవట. పెండ్లి మరొక వారంరోజులలో జరుగబోతుందట. "దయచేసి అసలే వికలమై వున్న ఉష మనసును మీరు ఏ విధంగా కూడా నొప్పించవలద"ని ప్రాధేయపడుతున్న జయను చూసి "అలాగే" అని బయటకు వచ్చాను. నా వెనుక జయ వచ్చింది. నా కళ్ళు తిరిగిపోతున్నాయి. నేను కనిన కలలు కలలులాగే వుండి పోబోతున్నాయి. నేను ప్రేమించిన ఉష, నన్ను అర్పణచేసుకున్న మూర్తి నా కనులముందే పరాయిదయిపోతుంది. వస్తూ వస్తూ ఉషను చూశాను. ఆమె ముఖం కనిపించనీయలేదు. అడుగు ముందుకు వేయలేకపోయాను. చర్చిలో గంటలు వినిపించాయి. "చూడండి ఉషా. ఆ గంటల సాక్షి నేను ఎన్నటికీ మీవాడినే" అంటూ గబగబా బయటకు వచ్చేశాను.

జయ చెప్పిన వారం రోజులలోను అప్పుడే నాలుగురోజులు అయిపోయాయి. బ్రతుకు నిస్సారము అయినట్లుగా వుంది. ఉషను మరచిపోవాలి. కాని ఎలా? అది నాకు సాధ్యమా? గుండె బరువెక్కుతూ వుంది. మనసు వికలమయిపోయింది. రేడియో ట్యూన్ చేశాను. "నీ యాసా అడియాసా చేయిజారె మణిపూసా" అని పాడింది రేడియో. నా ఆనందానికి తోడ్పడే ప్రతి వస్తువు కూడా ఇప్పుడు నన్ను పరిహసిస్తున్నట్లు తోచింది. అక్కడ కూర్చొనే బుద్ధి పుట్టలేదు.

బజారుకు బయలుదేరాను. మిత్రుడు కనిపించి బలవంతాన పిక్చరుకు తీసికెళ్ళాడు. ఆశ్చర్యం; ఉష వచ్చింది పిక్చరుకు. ప్రక్కన ఎవరో ఉన్నారు బంధువులులాగుంది. జయకు ఇచ్చిన మాట మరచిపోయాను. ఆమెకు నొప్పికలిగించే విధంగా ప్రవర్తించాలనుకున్నాను. నాలోని ప్రతి అణువు ప్రతీకారవాంఛతో భుగభుగ మండిపోతుంది. సూటిపోటి మాటలతో ఆమె హృదయాన్ని గాయపరచాను. ఆమె వలవలా విలపిస్తూంటే నా హృదయం కొంత వరకు తేలికపడింది. సినీమాలోని ఘటనలను చూసి కన్నీరు విడుస్తుందని ప్రక్కన కూర్చున్నవారు భావించారు. పైగా "పిచ్చిపిల్ల" అని ఒక రిమార్కు కూడ పాస్ చేశారు. కాని వారికేం తెలుసు ఆమె గుండెలలోని బాధ.

"ఏమండీ నా ముఖం చూస్తుంటే ఇప్పుడు డోష వస్తుందా" అన్నాను నెమ్మదిగా ఆమె కుర్చీవైపు, ముందుకు వంగి. ఆమె చేతిగుడ్డ తడిసిపోయింది గాబోలు పైట చెంగుతో కళ్ళు వత్తుకుంది.

ఇంటర్ వెల్ అయింది లైట్లు వెలిగాయి. ఆమెను చూడాలనిపించింది. బయటకు వచ్చి గేటుదగ్గర నిలబడి చూశాను. ఆమె కండ్లు ఎఱుపెక్కాయి. పసిడి వన్నెవదనం కందిపోయింది. ముంగురులు చెదిరాయి. ముఖం వాడిపోయింది. అప్పుడుగాని తెలిసిరాలేదు నేను చేసిన పని. నాలోని రాక్షసత్వం అప్పుడు బోధపడింది నాకు. సిగ్గుతో కుంచించుకుపోయాను. ధైర్యంచేసి ఆమెను చూసే సాహసం ఇక నా కెక్కడిది? ఇంత నీచత్వానికి పాల్పడ్డ నామీద నాకే అసహ్యం వేసింది. కాని అన్నీ జరిగిపోయాయి. ఇప్పుడు అనుకుని చేసేదేముంది. క్షమించమని వేడుకునే అర్హతకూడా ఇప్పుడు నాకు లేదు. అవకాశముండి ఏకాంతంగా కన్పిస్తే తప్పక క్షమింపగలదు. ఆ ధైర్యం వుంది నాకు.

ఇక పిక్చరు చూసే బుద్ధి పుట్టలేదు. మిత్రుడు వారిస్తున్నా వినకుండా వచ్చివేశాను. రూముకు వచ్చానన్నమాటేగాని ఆ గది నా పాలిటికి ఒక నరకకూపంలా గోచరించింది. ఇక లాభంలేదు. ఒక్కమారయినా అక్కను చూసివస్తే ప్రాణానికి కొంత వూరట కలుగుతుంది.


ఆ రాత్రే బయలుదేరి అక్కగారి వూరు వెళ్ళాను. ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించింది అక్క. ఏకోదరులం కాకపోయినా అంతకన్నా మిన్నగా చూసుకుంటుంది నన్ను.

అక్క ఆ మధ్య వ్రాసిన ఉత్తరానికి సమాధానం ఇవ్వలేదు నేను. అందుకు అక్క, "నా ఇష్టమే తన ఇష్టమని భావించి వుంటాడు" అనుకుని సంబంధం నిశ్చయించిందట. నా కోసం మనిషిని కబురు పెడదామనుకుందట. ఇంతలోకి నేనే వెళ్ళానక్కడికి. కాని అక్కకు ఈ వివాహం వద్దని ఎలా చెప్పను? ఎలా చెప్పగలను? నామీద నమ్మకంతో వారికి మాట ఇచ్చింది. అంతేగాదు తాంబూలాలుకూడ పుచ్చుకున్నారట. వివాహంకు మరొక 4 రోజులు మాత్రమే వుంది వ్యవధి.

"తమ్ముడూ, పిల్లను చూసుకుంటావా ఏర్పాటుచేస్తాను" అంది అవసరంలేదన్నాను కనిపించబోయే ముఖంలో ఉషను చూసి దుఃఖించడం ఇష్టంలేక. నా ఉష నాది కాకుండా పోయాక ఇక ఎవరయితేనేం. అక్క తృప్తికోసంగాని, ఈ నా జరుగబోయే వివాహం, లేకుంటే మరి దేనికి. పెండ్లిరోజు వచ్చింది.

పిల్లల కోలాహలానికి, మేళతాళాల, బాజాభజంత్రీల రణగొణధ్వనికి అంతులేదు. పెళ్ళి తతంగం అంతా యథాప్రకారం జరిగిపోతోంది. నిర్వికారంగా చూస్తూ కూర్చున్నాను. పెండ్లికూతురు వచ్చింది. పెండ్లి


## మీరు తెలుసుకోవటం మంచిది




దాంపత్య సుఖాలు అనుభవించుచు కూడ, అపకారమైన మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకొనడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు కనిపెట్టిన, నవీనమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగుపుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండాచేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు. అవసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 8.50 పోస్టుఖర్చులు ఉచితం. మూర్తి వినాయకం, 88, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి మీరు కూడ ఒక పుస్తకం వెంటనే వి. పీ. పోస్టుద్వారా పంపబడును.

# ★ ఉషాపరిణయం ★

పీటలపై కూర్చోబెట్టారు. మంత్రాలు చెప్పారు. తాళి కట్టమని చేతికిచ్చారు. కట్టబోయాను. గుడిగంటలు వినిపించాయి దూరాన. అంతే. ఆగిపోయాను. "తమ్ముడూ త్వరగా కానివ్వు" అక్క హెచ్చరిక విని గుండె దిటవుచేసికొని మూడు ముళ్ళు వేశాను. అక్క సంతోషంగా నా వంక చూసింది.

నా కండ్లనుండి రెండు నీటి బిందువులు రాలాయి. 'తమ్ముడూ" అంటూ వీపు తట్టింది అక్క. పాపం ఆమెకేం తెలుసు అవి రక్తాశ్రువులని. ఆనందబాష్పాలని భ్రమించింది.

శోభనంగది నరకంలా ఉంది ... కాని పెళ్ళికి అలా ఎవరైనా చేస్తారా? బహుశా నా దృష్టికి అలా తోచి ఉండాలి...అక్కడ వున్న ప్రతివస్తువూ నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నది. అక్కడ వున్న పచ్చరటి, ఆపిల్ పండ్లు ఉషను మరువనీయకుండా చేస్తున్నాయ్.

బయట గొళ్ళెం పెటిన చప్పుడయింది. పెండ్లికూతురు లోనకు "నెట్ట" బడింది గాబోలు. ఏమిటీ వైపరీత్యం పెద్దల కృత్యాలు న్యాయం, చట్టం అనే ముసుగు తెరలను కప్పుకుని వీళ్ళు చేసే రాక్షసకృత్యాలకు అంతం ఎప్పుడోగదా! ముక్కూ, మొఖం తెలియని ఒక స్త్రీని అంతకంటే ఏమీ ఎరుగని ఒక పురుషుని సాన్నిధ్యంలోకి నెట్టి, ఒక బాంధవ్యం కలిపించి తరుపరి వారి మానాన్ని వారిని వదిలివేస్తారు. ఇదీ లోకం పోకడ. దీనికి అంతం?

"ఆమె" అక్కడే తలుపు దగ్గఱ నిలబడి వుంది బలి పీఠానికి గొనిపోయిన మేకపిల్లనలే బెదిరిపోతోందా లేక ఎరుగు మాచిన మధుర క్షణాలు సమీపిస్తున్నవని ఎంచి సంతోషంతో సతమవుతున్నదో ఆ భగవంతునికే తెలియాలి. కాని పాపం ఆమెకేం తెలుసు తను ఒక మనసులేని మగవాడికి మగువని. ఆమెకు సుఖం రాసి పెట్టలేదు. అంతేమరి ... అయ్యో ఏమిటి నా పిచ్చి. లోకంలో అంతా ప్రేమించే పెండ్లిచేసుకుంటున్నారా? మనుకోరం చావక ఉషను మరువలేకపోతున్నా. కాని తన ఆశలన్నింటిని నాపై ఉంచుకున్న ఈమెకు అన్యాయం చేయడం నాకు న్యాయమా? జీవితంలో ఇంతవరకు ఏ ఒక్క ఘనకార్యం చేసిఎరుగను కాని తెలిసి ద్రోహం చేయడంకంటే మరో పాపం వేరే వుంటుందా

ఆమె అలాగే ఇంకా అక్కడే నిల్చుని వుంది. సిగ్గు కాబోలు. అంగులో కూడ మంచి అందం వుందంటారు కవులు. లేక నేను వెళ్ళి బుజ్జగించి లాలనగా పలుకరించి తీసికెళ్ళాలని ఆమె అభిప్రాయమేమో. కాని ఆమెకేం తెలుసు నేను పడుతున్న బాధ. ఆమెకు తెలియకుండటమే మేలు.

అప్రయత్నంగా లేచాను. ముందుకు నడిచి ఆమె దగ్గరకు వెళ్ళాను. కాళ్ళు తడబడుతున్నాయ్. గుండె అతివేగంగా కొట్టుకుంటున్నది. ఆమె ముగ్ధసుకుమారసౌందర్యాన్ని తిలకించే ధైర్యం నాలో ఏకోశానాలేదు ఆమె దగ్గఱగా వెళ్ళి నిలబడ్డాను. ఎలా సంబోధించాలో అర్థం కాలేదు. కాని తప్పదు. తప్పక ఆమెను సంతోషపెట్టాలి; అది నా విధి.

ఆమె తలవంచుకుని గోడవైపు తిరిగి నిలబడి వుంది. చెక్కిళ్ళపై నీటి చారలను తుడుచుకుంది అతి ప్రయత్నంమీద. ఎందుకో ఆకన్నీరు అర్థం కాలేదు నాకు.

"చూడు..." మొదలెట్టబోయేసరికి గుడిగంటలు వినిపించాయ్. హృదయం గతుక్కుమన్నది. హే భగవాన్ నాపై ఇంకా కనికరం లేదా.

"వివాహంవుగా ఆ గుడి గంటలన్నాని. కొద్ది రోజుల క్రితమే చర్చి గంటల సాక్షిగా నన్ను ఒక మగువకు మానసికంగా అర్పించుకున్నాను. కాని నేడు ఇలా జరుగుతుందని ఆ నాడు మే మిరువురమూ తలంచలేదు. అది నా జీవితంలో మరువరాని సంఘటన. నా హృదయంలో ఆమెకున్న స్థానం..." నా గొంతు బొంగురుపోయినట్లయింది. మాట పెగిలిరాలేదు. కన్నీరు నదిప్రవాహంలా సాగిపోతోంది.

ఆమెలో చలనం కలిగిందిలాగుంది. నెమ్మదిగా ఓరకంటితో చూచింది. అంతే. నా వక్షస్థలంపై వాలిపోయింది "మీరా" అంటూ. అప్పుడు మరల ఈ లోకంలోకి వచ్చాను.

ఏమిటీ వింత ప్రవర్తన. కాని ఆనాటి అనుభూతిని పొందగలిగాను. ధైర్యం చేసి నెమ్మదిగా ఆమె మోము పైకెత్తి చూశాను అంతే ... "కలయో వైష్ణవ మాయయో" అన్న పద్యపాదం గుర్తుకువచ్చింది. భగవంతుడా! ఎంతటి పరీక్ష పెట్టావయ్యా! ఎంతటి లీల చేశావయ్యా! అయినా ఇన్ని వాదాలు మహానీయా ఇంత ఆనందంగా కూడా అక్కను మరువగలనా? ★

అతను: మా ఆవిడ అన్నీ రైటే చేసిందిట ఒక్కటి తప్ప.
ఒకడు: ఏమిటది?
అతను: నన్ను చేసుకోడం.


FREE

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact:
MADAN MANJARI PHARMACY,
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంటు: Honesty
Tea Depot, opp Plaza cinema
Dadar, Bombay.



పుస్తకములు

మీకు సుఖమైన జీవితం గడపాలనివుందా? కామవిషయాలలో ఉన్నతమైనవి తెలుసుకోవాలని ఆత్రుత పడుతున్నారా? మీరు అన్యోన్య దాంపత్యాన్ని వాంఛిస్తారా?

ఐతే, మీకు చక్కని మార్గదర్శకమైన ఈ గ్రంథాన్ని తప్పక చదివి తీరాలి!

సుప్రసిద్ధరచయిత్రి శ్రీమతిసీతాలక్ష్మిరచించిన

## సుఖ జీవిత రహస్యం

18 సం॥ పైబడినవారికే ఈపుస్తకం విక్రయం గర్భనిరోధం, సుఖవ్యాధుల నివారణోపాయాలు, స్వర్గసుఖాలను అనుభవించడానికి మార్గాలు-ఇత్యాది వెన్నో విషయాలు తెలియజేసే పుస్తకం (బొమ్మలతో)

వెల రూ. 2 25 (తపాల ఖర్చు-తో) ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి

కావలసిన: మాధవి నిలయం,
154, ఆళ్వార్ పేట, మద్రాస్-18.



